# తొలివెలుగు

TGTEL/26/A6221

TOLE VELUGGU JATIYAPATRIKA

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం | జాతీయ పత్రిక

యాదాద్రి భువనగిరి | సంపుటి: 01 | సంచిక : 20 | ఆదివారం | 16-8-2026 | పేజీలు: 08 | వెల: రూ.2/-

Yadadri Bhuvanagiri | Volume:01 | Issue:20 | Sunday | 16-8-2026 | Pages:08 | Cost:2/-



విలేకరులు కావలెను

తొలివెలుగు జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ

94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.


# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. “భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే ‘అనే నేను...’ సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర

మిగతా 2లో





## లోక్ భవన్‌లో గవర్నర్ ‘ఎట్ హోం’..

- సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో ‘ఎట్ హోం’
- గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తేనీటి విందు
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- పాల్గొన్న మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు



# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

- గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు

2లో

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.దస్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు.


# సాయుధ పోరాటాన్ని అణచివేశాం

- భావజాలం మాత్రం ఇంకా సవాలే
- దేశ విధానాలను ప్రభావితం చేసే ‘మేధో నక్సలిజం’పై ప్రధాని ఆందోళన
- మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లపై పార్టీలకు పిలుపు
- భారత్‌ను అగ్రశక్తిగా నిలిపేందుకు ‘సప్తధార’ దిశానిర్దేశం
- యువత భాగస్వామ్యంతో దేశ నిర్మాణానికి పిలుపు
- పౌర రక్షణ వ్యవస్థను పునరుద్ధరించనున్నట్లు ప్రకటన

దిల్లీ: దేశంలో సాయుధ నక్సలిజాన్ని చాలా వరకు అణచివేసినప్పటికీ, దాని వెనుక ఉన్న భావజాల ప్రభావం పూర్తిగా తొలగిపోలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, విధాన రూపకల్పన, సామాజిక ఆలోచనలపై మావోయిస్టు భావజాలం ప్రభావం చూపే ప్రయత్నాలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ధోరణులను గుర్తించి వాటిని ప్రజాస్వామ్య ప్రధాన స్రవంతికి దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. యువతను దేశ నిర్మాణంలో క్రియాశీల భాగస్వాములుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం దిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని.. అనంతరం సుమారు 75 నిమిషాల పాటు జాతినుద్దేశించి ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్లు, యువత పాత్ర, దేశ రక్షణ, అణుశక్తి, సాంకేతిక రంగం, సంస్కరణలు, ఆర్థిక అభివృద్ధి

(మిగతా 2వ పేజీలో)





2లో

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం.. ఐదుగురు సైనికులు గల్లంతు

- అరుణాచల్ ప్రదేశ్‌లో 2 వేర్వేరు విపత్తు ఘటనలు
- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం



## ‘ఆయన చెప్పింది నిజమే’..

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- 5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

## నల్సార్ విద్యార్థులకు క్షమాపణ చెప్పిన బీసీఐ ఛైర్మన్

- ఎన్‌రోల్‌మెంట్‌ను నిలిపివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై విచారం వ్యక్తం చేసిన బీసీఐ
- బీసీఐ చర్య అనవసరమని తప్పుపట్టిన సుప్రీంకోర్టు
- శాంతియుత నిరసన విద్యార్థుల హక్కు అని స్పష్టం చేసిన ధర్మాసనం
- సీజేఐ రాకను విద్యార్థులు వ్యతిరేకించడంతో మొదలైన వివాదం




2లో



2లో

## హర్మూజ్‌పై ఆధిపత్యం ఎవరిది? అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరిక

- అమెరికా యుద్ధ నౌకలతో తమను భయపెట్టలేరన్న ఇరాన్
- జలసంధి తెరవడం, మూసివేయడం తమ నిర్ణయమేనని ప్రకటన

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- కులమతాలకు అతీతంగా స్వర్ణాంధ్ర సాధన కోసం పనిచేద్దామని పిలుపు



2లో

# సాయుధ పోరాటాన్ని అణచివేశాం

తదితర అంశాలను ప్రస్తావించారు. భారత్‌ను ప్రపంచంలోని అగ్రదేశాల సరసన నిలిపేందుకు ఏడు కీలక రంగాల్లో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరిస్తూ 'సప్తధార'ను ప్రతిపాదించారు. మావోయిస్టు ప్రభావం గురించి మాట్లాడుతూ.. ఒకప్పుడు సాయుధ నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందని, భద్రతా బలగాల చర్యలు, ప్రభుత్వ విధానాల కారణంగా ఆ పరిస్థితిని గణనీయంగా మార్చగలిగామని ప్రధాని చెప్పారు. అయితే సాయుధ రూపం తగ్గినప్పటికీ కొన్ని వర్గాల్లో ఆ భావజాలం కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థల్లో, వివిధ కమిటీల్లో, విధానాలపై సలహాలు ఇచ్చే వ్యవస్థల్లో మావోయిస్టు ఆలోచనా విధానం గతంలో ప్రభావం చూపిందని ఆయన ఆరోపించారు. సమాజాన్ని హింస, అరాచకం వైపు మళ్లించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మునుపటి ప్రసంగాల్లో 'అర్బన్ నక్సల్స్' అనే పదాన్ని ఉపయోగించిన ప్రధాని.. ఈసారి 'మేధో నక్సల్స్' అనే పదాన్ని ప్రస్తావించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. హింసాత్మక ఉద్యమాల కంటే భావజాలం ద్వారా సమాజంపై ప్రభావం చూపే ప్రయత్నాలే భవిష్యత్తులో సవాలుగా మారవచ్చన్న సంకేతాన్ని ఆయన ప్రసంగం ఇచ్చింది. అయితే ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉంటూనే, హింసకు లేదా దేశాన్ని అస్థిరపరిచే చర్యలకు మద్దతు ఇచ్చే ధోరణులను మాత్రం సహించబోమన్న సందేశాన్ని ప్రధాని ఇచ్చారు.

### మహిళలకు అవకాశాలపై పార్టీలకు విజ్ఞప్తి

చట్టసభల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించే రిజర్వేషన్లను త్వరగా అమలు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని మోదీ కోరారు. ఎర్రకోట వేదికగా దేశంలోని అన్ని పార్టీలను ఉద్దేశించి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. మహిళలకు రాజకీయ నిర్ణయ ప్రక్రియలో మరింత విస్తృతమైన భాగస్వామ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ మార్పుకు సహకరించే అవకాశం ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, ఆ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఇప్పటికే అనేక రంగాల్లో పెరుగుతోందని, రాజకీయ వ్యవస్థలోనూ వారి భాగస్వామ్యం అదే స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉందని ప్రధాని పేర్కొన్నారు. మహిళా శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం ద్వారా దేశ పురోగతికి కొత్త ఊపు వస్తుందని చెప్పారు.

### భద్రతకు కొత్త రూపం

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో యుద్ధ స్వరూపం వేగంగా మారుతోందని ప్రధాని అన్నారు. సరిహద్దుల వద్ద ఎదురయ్యే సాంప్రదాయ భద్రతా సవాళ్లతో పాటు కొత్త రకాల ముప్పులు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల సైనిక సామర్థ్యాన్ని పెంచడంతో పాటు దేశీయ రక్షణ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. అదే సమయంలో సాధారణ పౌరులను కూడా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే విధంగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా పౌర రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, దేశవ్యాప్తంగా చురుకైన సివిల్ డిఫెన్స్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధ పరిస్థితులు లేదా ఇతర అత్యవసర సందర్భాల్లో ప్రజలకు తక్షణ రక్షణ కల్పించే వ్యవస్థగా దీనిని తీర్చిదిద్దే ఉద్దేశాన్ని వెల్లడించారు.

### యువతకు ప్రధాని పిలుపు

దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి యువతలోనే ఉందని ప్రధాని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియలో యువత చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఇందుకోసం కనీసం ఒక గంట సమయం కేటాయించి, ఆన్‌లైన్‌లో తమ వివరాలను సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. దేశానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సేకరించే ప్రక్రియలో యువత భాగస్వామ్యం ఎంతో విలువైనదని చెప్పారు. సాంకేతిక రంగం విస్తరణతో విద్యుత్ అవసరాలు భారీగా పెరగనున్నాయని ప్రధాని వివరించారు. చిప్ తయారీ, కృత్రిమ మేధ, డేటా కేంద్రాలు వంటి ఆధునిక పరిశ్రమలకు పెద్ద మొత్తంలో విద్యుత్ అవసరమవుతుందని చెప్పారు. ఈ అవసరాలను తీర్చేందుకు అణుశక్తి కీలకంగా మారనుందని పేర్కొన్నారు. 2047 నాటికి దేశ అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రస్తుత దశాబ్దంలో ఐదు కొత్త అణు రియాక్టర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. దేశ ఆర్థిక పురోగతిని వేగవంతం చేయడానికి సంస్కరణల అమలులో కేంద్రం ఒక్కటే కాకుండా రాష్ట్రాలు, ఇతర భాగస్వామ్య సంస్థలు కూడా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని మోదీ అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి, సాంకేతిక పరిజ్ఞానం వంటి రంగాల్లో వేగవంతమైన మార్పులు తీసుకురావాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ మరింత కీలక స్థానాన్ని సంపాదించాలంటే ఉత్పాదకతను పెంచడంతో పాటు దేశీయ తయారీని బలోపేతం చేయాల్సి ఉందన్నారు. యువత నైపుణ్యాలను పెంచుకోవడం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా భారత్ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

### వందేమాతరం ప్రత్యేక ఆకర్షణ

ఈసారి ఎర్రకోట స్వాతంత్ర్య వేడుకల్లో పలు ప్రత్యేక కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన ఎర్రని తలపాగాతో ప్రధాని కార్యక్రమానికి హాజరయ్యారు. జాతీయ గేయం వందేమాతరంలోని ఆరు చరణాలను తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకల్లో ఆలపించారు. ఆర్మీ బ్యాండ్ వందేమాతరం స్వరాలను వినిపించిన అనంతరం ప్రధాని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆ తర్వాత జాతీయ గీతం ఆలపించారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన పలువురు నాయకులను ప్రధాని తన ప్రసంగంలో స్మరించుకున్నారు. దేశీయ రక్షణ ఉత్పత్తుల సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా స్వదేశంలో తయారైన 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్‌లతో సంప్రదాయ 21 తుపాకుల వందనం నిర్వహించారు. భారత వాయుసేనకు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్లు ఎర్రకోట పరిసరాల్లో పూల వర్షం కురిపించాయి. ఈ వేడుకల్లో సుమారు 2,500 మంది త్రివిధ దళాల క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారు వందేమాతరం ఆకృతిలో నిలబడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దాదాపు 5,000 మంది అతిథులు వేడుకలకు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో కొత్త ఆవిష్కరణలు చేసినవారు, అంతర్జాతీయ ఒలింపియాడ్ విజేతలు, వీధి వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు, నిర్మాణ రంగ ప్రతినిధులు తదితరులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

### విపక్ష నేతల గైర్హాజరుపై రాజకీయ దుమారం

ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. వరుసగా రెండోసారి ప్రతిపక్ష నేతలు వేడుకలకు దూరంగా ఉండటంపై భాజపా తీవ్ర విమర్శలు చేసింది. ప్రధాని ప్రసంగంలో ప్రస్తావించిన 'మేధో నక్సలిజం' అంశంతో విపక్ష నేతల గైర్హాజరును ముడిపెట్టి భాజపా నేతలు రాజకీయ ఆరోపణలు చేశారు. భాజపా అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ సామాజిక మాధ్యమం వేదికగా రాహుల్‌గాంధీపై విమర్శలు చేశారు. స్వాతంత్ర్య వేడుకలకు హాజరు కాకపోవడం, వందేమాతరం విషయంలో ఆయన వైఖరిని ప్రతిబింబిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కొనసాగేందుకు ఆయనకు అర్హత లేదంటూ వ్యాఖ్యానించారు. అయితే ప్రతిపక్ష నేతల గైర్హాజరుపై భాజపా చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శలేనని, వాటిని అధికారిక నిర్ణయంగా చూడాల్సిన అవసరం లేదని స్పష్టంగా చూడాలి. మొత్తం మీద ఈసారి ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో దేశ భద్రత, భావజాల పోరాటం, మహిళా రాజకీయ ప్రాతినిధ్యం, యువత భాగస్వామ్యం, అణుశక్తి, సాంకేతిక అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు ప్రధానంగా నిలిచాయి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దే లక్ష్యానికి ప్రజల భాగస్వామ్యమే కీలకమని ప్రధాని సందేశమిచ్చారు.

# నల్సార్ విద్యార్థులకు క్షమాపణ చెప్పిన బీసీఐ చైర్మన్

**ఎన్‌రోల్‌మెంట్‌ను నిలిపివేస్తూ**

**జారీ చేసిన ఉత్తర్వులపై విచారం వ్యక్తం చేసిన బీసీఐ**

**బీసీఐ చర్య అనవసరమని తప్పుపట్టిన సుప్రీంకోర్టు**

**శాంతియుత నిరసన విద్యార్థుల హక్కు అని స్పష్టం చేసిన ధర్మాసనం**

**సీజేఐ రాకను విద్యార్థులు వ్యతిరేకించడంతో మొదలైన వివాదం**




నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా విద్యార్థులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా క్షమాపణలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన ఒక లేఖను విడుదల చేశారు. ఈ వివాదానికి సంబంధించి తాను రాసిన లేఖ లేదా చేసిన వ్యాఖ్యలు విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసి ఉంటే, అందుకు క్షమించాలని ఆయన కోరారు. "విచారం వ్యక్తం చేయడం అనేది ప్రతిష్ఠకో లేదా అహంకారానికి సంబంధించిన విషయం కాదు. మన విద్యార్థుల భావాలకు, వారి ఆందోళనలకు విలువ ఇవ్వడమే అత్యంత ముఖ్యం" అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. నల్సార్ 2026 గ్రాడ్యుయేట్ బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దంటూ బీసీఐ ఇటీవల రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరుకావడాన్ని సుమారు 450 మంది విద్యార్థులు వ్యతిరేకించడంతో బీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నీట్-యూజీ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థుల నిరసనలకు సంబంధించిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్ స్పందించిన తీరును ఆక్షేపిస్తూ వారు ఈ నిరసన తెలిపారు. అయితే, బీసీఐ ఉత్తర్వులపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలోనే ఆ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ వివాదంపై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంటుందని, ఈ విషయంలో బీసీఐ జోక్యం అనవసరమని ధర్మాసనం స్పష్టం చేసింది. తాజాగా బీసీఐ చైర్మన్ బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు.

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం" అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు. పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం.

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం.. ఐదుగురు సైనికులు గల్లంతు

అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం. దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉద్ధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్-బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ రెండు ఘటనల సమాచారం అందిన వెంటనే, సమీపంలోని పోస్టుల నుంచి సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి.

## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'..

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజమండ్రిలో వైద్య పరీక్షల అనంతరం పవన్ కల్యాణ్ హైదరాబాద్ వెళ్లిపోయారు.

## హర్మూజ్‌పై ఆధిపత్యం ఎవరిది? అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరిక

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు మరో కీలక అంశం తోడైంది. వ్యూహాత్మకంగా అత్యంత ప్రాధాన్యమున్న హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రతరమైంది. హర్మూజ్‌పై పూర్తి నియంత్రణ తమదేనంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా తప్పుబట్టింది. యుద్ధ నౌకలను మోహరించడం ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. హర్మూజ్‌ను ఎప్పుడు తెరవాలి, ఎప్పుడు మూసివేయాలన్నది తమ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాదీ స్పష్టం చేశారు. తమ దేశంపై సైనిక ఒత్తిడి తీసుకొచ్చినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. అమెరికా తనపై విధించే బెదిరింపులకు ఇరాన్ భయపడబోదని ఆయన వెల్లడించారు. సైనిక బల ప్రదర్శనలతో తమను లొంగదీసుకోలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ విషయంలో అమెరికా వాస్తవ పరిస్థితులను సరిగ్గా అంచనా వేయడం లేదని విమర్శించారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి, ఓటమిని అంగీకరించే వరకు హర్మూజ్‌పై దిగ్బంధనాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తత మరింత పెరిగే అవకాశాలను సూచిస్తున్నాయి. హర్మూజ్ జలసంధి మీదుగా వాణిజ్య నౌకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా రాకపోకలు సాగిస్తున్నాయన్న అమెరికా వాదనను కూడా ఇరాన్ ఖండించింది. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఆ మార్గంలో ప్రయాణించబోదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతంలో ఉన్న పరిస్థితుల మాదిరిగానే ప్రస్తుతం కూడా జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందని ఆయన స్పష్టం చేశారు. హర్మూజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలతో ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై కొనసాగుతున్న యుద్ధంలో ఆ దేశాన్ని ఓడిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ పరాజయం పాలైన తర్వాత హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండటం భవిష్యత్తులో తీవ్ర ప్రమాదానికి దారితీసే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. అందుకే ఆ సామర్థ్యాన్ని ధ్వంసం చేయాలనే లక్ష్యంతో యుద్ధంలోకి దిగినట్లు వివరించారు. ట్రంప్ ప్రకటనకు ఇరాన్ నుంచి వచ్చిన తాజా స్పందనతో హర్మూజ్ అంశం మరోసారి అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ జలమార్గంపై నియంత్రణ విషయంలో ఇరుదేశాలూ పరస్పరం భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో అక్కడి పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి.

## 'ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!



పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

# మద్యం 'బాట'లో గ్రామ పంచాయతీ!

- శివారెడ్డిగూడెంలో బెల్టు షాపుల వేలానికి తీర్మానం
- స్వాతంత్ర్య దినోత్సవం నాడే విచిత్ర నిర్ణయం
- ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా?
- తీర్మానాన్ని ఉపసంహరించుకోకుంటే పోరాటం తప్పదని గ్రామస్థుల హెచ్చరిక


**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన గ్రామ పంచాయతీ.. ఆదాయం సమకూర్చుకునే పేరుతో మద్యం విక్రయాలను ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవడంపై శివారెడ్డిగూడెం గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గం స్వాతంత్ర్య దినోత్సవం రోజున బెల్టు షాపుల నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తూ తీర్మానం చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### గ్రామాదాయం కోసం.. మద్యం ఏరులై పారించాలా?

గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నెల 16న (ఆదివారం) గ్రామంలో మద్యం బెల్టు షాపుల నిర్వహణకు లీజు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు పాలకవర్గం తీర్మానం చేసినట్లు సమాచారం. దీంతో గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన పంచాయతీ.. మద్యం విక్రయాల ద్వారా ఆదాయం సమకూర్చుకోవడంపై వారు ప్రశ్నిస్తున్నారు.

### ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలి:

గ్రామంలో దినసరి కూలీలు, యువత అధికంగా ఉన్న నేపథ్యంలో మద్యం అందుబాటును మరింత పెంచడం వల్ల కుటుంబాలపై ఆర్థిక, సామాజిక ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వినియోగాన్ని నియంత్రించాల్సిన సమయంలో పంచాయతీ ఆధ్వర్యంలోనే బెల్టు షాపులకు టెండర్లు నిర్వహించడం సరికాదని వారు అంటున్నారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు,




ప్రజారోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన పంచాయతీ.. మద్యం విక్రయాల ద్వారా ఆదాయం సమకూర్చుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### స్వాతంత్ర్య దినోత్సవం వేళే నిర్ణయమా?

దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సమయంలోనే గ్రామంలో మద్యం బెల్టు షాపుల నిర్వహణకు సంబంధించిన నిర్ణయం తీసుకోవడం సరికాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన పాలకవర్గం ఆదాయానికే పెద్దపీట వేయడం విచారకరమని విమర్శిస్తున్నారు.

### తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి:

మద్యం బెల్టు షాపుల నిర్వహణకు సంబంధించిన టెండర్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పంచాయతీ పాలకవర్గం నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# మహిళ దారుణ హత్య

**కర్రతో కొట్టి చంపిన ప్రియుడు**

**మిస్సింగ్ కేసు దర్యాప్తులో వెలుగుచూసిన దారుణం**

**నిందితుడి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు**

**చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ వెల్లడి**

**తొలివెలుగు, చౌటుప్పల్ :** పెళ్లి చేసుకోవాలని కోరిన పాపానికి ఓ మహిళను ఆమె ప్రియుడు దారుణంగా కొట్టి చంపిన ఘటన చౌటుప్పల్ పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. చౌటుప్పల్ సీఐ జి. మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన ఎండీ సలీమా (38) రాయి కొట్టే పని చేస్తూ జీవిస్తోంది. ఆమె జులై 25న ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీంతో ఆమె తల్లి ఎండీ పెద్ద సైదాబీ ఆగస్టు 1న చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ?మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లికి చెందిన సయ్యద్ బషీర్ (37)ను శనివారం (ఆగస్టు 15న) అదుపులోకి తీసుకుని విచారించగా అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జులై 25న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో భువనగిరి బస్టాండ్‌లో సలీమాను కలిసిన బషీర్.. తన పల్సర్ బైక్‌పై ఆమెను తుర్కపల్లి రోడ్డులోని వెంకటాపురం గ్రామ శివారు అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరూ ఏకాంతంగా గడిపిన అనంతరం, తనను పెళ్లి చేసుకోవాలని సలీమా కోరింది. బషీర్ అందుకు నిరాకరించడంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆమెను వదిలించుకోవాలని నిర్ణయించుకున్న బషీర్.. పక్కనే ఉన్న కర్రతో సలీమా తల వెనుక భాగంలో బలంగా కొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. నేరం అంగీకరించిన నిందితుడు బషీర్‌ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ జి. మన్మథకుమార్ తెలిపారు.

# 'కిడ్జ్ ప్రీ స్కూల్'లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన పాఠశాల డైరెక్టర్లు**

**అలరించిన చిన్నారుల స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు**




**తొలివెలుగు, మన్సూరాబాద్:** రాక్‌టౌన్ కాలనీ రోడ్డు సంఖ్య-2లోని 'కిడ్జ్ ప్రీ స్కూల్'లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో డైరెక్టర్లు ఎం. శిరీష, ఎం. కళ్యాణ్‌లు సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకుంటూ స్వావలంబనతో కూడిన భారత నిర్మాణానికి ప్రతి పౌరుడూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు వేసిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యోధుల త్యాగాలను స్మరించుకుందాం

**ఉత్తటూరులో మిన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు**

**ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు**

**తొలివెలుగు, రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మేడి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడి నరసింహ, మేడి శ్రీనివాస్, కోళ్ల పుల్లయ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రముఖులు, యువకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి



**సిరి మహాలక్ష్మి ఇన్‌ఫ్రా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎండీ కె.వి.రెడ్డి**

**తొలివెలుగు, నాగోల్:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలని సిరి మహాలక్ష్మి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సీఎండీ కె.వి.రెడ్డి అన్నారు. నాగోల్ ఆర్టీవో కార్యాలయం సమీపంలోని సంస్థ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయ ప్రాంగణంలో కె.వి.రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మార్కెటింగ్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణత్యాగాలు చేసి దేశానికి స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించారని అన్నారు. వారి త్యాగాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హనీమిరెడ్డి, సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజంతోనే దేశ సమగ్రత

**శ్రీ సాయి మారుతి హాస్పిటల్‌లో స్వాతంత్ర్య వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ మాచర్ల భాస్కర్**

**తొలివెలుగు, నాగోల్:** దేశ సమగ్రతకు ఆరోగ్యకరమైన సమాజం ఎంతో అవసరమని, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటు ధరల్లో అందించడమే దేశానికి మనం చేసే నిజమైన సేవ అని శ్రీ సాయి మారుతి హాస్పిటల్ చైర్మన్, ఎండీ డాక్టర్ మాచర్ల భాస్కర్ పేర్కొన్నారు. అల్కాపురిలోని శ్రీ సాయి మారుతి హాస్పిటల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మువ్వెన్నెల జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అని, రోగులకు సేవాభావంతో మెరుగైన వైద్యం అందించడమే తమ ఆసుపత్రి ప్రథమ కర్తవ్యమని పునరుద్ఘాటించారు. వేడుకల్లో భాగంగా హాజరైన వారందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ అశ్విన్, డాక్టర్ రుద్రా రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గవ్వ శ్యాంసుందర్ రెడ్డి, కాలనీ ఇన్‌చార్జ్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, వినయ్, శివకుమార్, వైద్య, పారామెడికల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.




# ఆత్మకూర్ (ఎం)లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో మువ్వెన్నెల పండుగ**

**పతాకావిష్కరణ చేసిన ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్ఐ**




**తొలివెలుగు, ఆత్మకూర్ (ఎం):** మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మువ్వెన్నెల జెండాకు సెల్యూట్ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లావణ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెదుటే కాలయముడైన స్కూల్ బస్సు.. పసిపాప బలి!

- 21 నెలల చిన్నారిని మింగేసిన డ్రైవర్ నిర్లక్ష్యం
- తుమ్మలగూడెంలో గుండెలు పిసిగే విషాదం
- తల్లిదండ్రుల రోదనలతో శోకసంద్రమైన గ్రామం



**తొలివెలుగు, రామన్నపేట :** కళ్లెదుటే స్కూల్ బస్సు కాలయముడిలా మారి 21 నెలల పసిపాపను పొట్టనబెట్టుకున్న విషాద సంఘటన రామన్నపేట మండలం తుమ్మలగూడెంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఈర్లపల్లి మురళి తన పెద్ద కుమార్తె శ్రేష్ఠజ్ఞ మాన్సినిని శనివారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో బయటకు తీసుకొచ్చాడు. ఈ క్రమంలో ముద్దుల చెల్లి అభిజ్ఞతార (21 నెలలు) కూడా అక్క వెనుకాలే బస్సు వద్దకు వచ్చింది. అయితే, డ్రైవర్ తీవ్ర నిర్లక్ష్యంతో వాహనాన్ని నడపడంతో బస్సు పసిపాపను ఢీకొట్టి ఆమెపై నుంచి దూసుకెళ్లింది. తీవ్ర రక్తస్రావమై బుజ్జి పాప అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. కళ్ల ముందే కన్నబిడ్డ నలిగిపోవడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నుముట్టాయి. చిన్నారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## జర్నలిస్టుల సామాజిక సేవ అభినందనీయం

రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

పరామర్శించిన సీఐ మొలుగూరి రవి

జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**తొలివెలుగు, రామన్నపేట :** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ జర్నలిస్టులు భాగస్వామ్యం కావడం అభినందనీయమని రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మొలుగూరి రవి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. యూనియన్ అధ్యక్షుడు శ్యామల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై రోగులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, భోజన వసతి వివరాలపై వైద్య సిబ్బందిని విచారించారు. రోగులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాన్ని చేపట్టిన జర్నలిస్టులను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు కర్నె వినయ్, ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్, సభ్యులు మహ్మద్ రిజ్వాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

హరిజనవాడ బడిలో అట్టహాసంగా స్వాతంత్ర్య వేడుకలు

పాఠశాల అభివృద్ధికి అండగా ఉంటాం: ప్రజాప్రతినిధులు

మురిపించిన చిన్నారుల నృత్యాలు





**తొలివెలుగు, రామన్నపేట :** స్వాతంత్ర్య సమరయోధుల అపార త్యాగాలను విద్యార్థులు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా తీసుకోవాలని రామన్నపేట హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐటిపాముల జలజాక్షి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. హెచ్‌ఎం జలజాక్షి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాల పురోగతికి ప్రజాప్రతినిధులు, దాతలు, తల్లిదండ్రులు చేయూతనందించాలని కోరారు. స్పందించిన ప్రజాప్రతినిధులు బడి అభివృద్ధికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక రూపకాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోటే రమేష్, వార్డు మెంబర్లు జాడ సంతోష్, కొమ్ము రామస్వామి, ఎండీ అబ్దుల్ వహీద్, ఏఏపీసీ చైర్‌పర్సన్ సునీత, నేతలు నోముల యాదగిరి, బొడ్డు శంకరయ్య, ఉపాధ్యాయులు ఎల్. నాగయ్య, ఎన్. పుష్పావతి, ఎస్.ఏ. రహీం, మంకాల కుమారస్వామి, బండి సునీత తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు కలలు కన్న భారతాన్ని నిర్మిద్దాం



సుప్రజ హాస్పిటల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎండీ విజయ్ గౌడ్

ఉత్తమ ఉద్యోగులకు సర్టిఫికేట్ల ప్రదానం

**తొలివెలుగు, నాగోల్:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్‌లో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సుప్రజ హాస్పిటల్ ఎండీ విజయ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.



అనంతరం విజయ్ గౌడ్ మాట్లాడుతూ.. మహనీయుల అపారమైన త్యాగాల పునాదులపై సాధించుకున్న స్వాతంత్ర్యానికి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంలో వేడుకలు జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఎందరో సమరయోధుల త్యాగఫలంగా వచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ సమానత్వం, సుస్థిరాభివృద్ధి కలిగిన బలమైన భారతదేశాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం

మునిపంపుల బడిలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

మెరిసిన విద్యార్థులు.. ఆలోచింపజేసిన 'మైమ్' నాటిక

దాతల ఉదారత.. విజేతలకు బహుమతుల పంపిణీ

**తొలివెలుగు, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రారంభంలో విద్యార్థులు కవాతు (మార్చ్‌ఫాస్ట్) నిర్వహిస్తూ గౌరవ వందనంతో గ్రామ పెద్దలకు ఆహ్వానం పలికారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో బడి అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, గ్రామ ప్రముఖులను పాఠశాల వర్గాలు అభినందించాయి. గత పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గ్రామ ప్రముఖులు మన్నె పద్మారెడ్డి, ముజ్జు, చెరుకు కిష్టయ్య, గంటేపాక నర్సింహ, నూరోజు కృష్ణమూర్తి, ధనావత్ సరోజలు నగదు పురస్కారాలు అందజేశారు. క్రీడా పోటీల్లో విజేతలకు తోట్లునూరి చంద్రశేఖర్ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి దాతలను సన్మానించారు. అమరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అని, విద్యార్థులు సమరయోధుల అడుగుజాడల్లో నడిచి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన 'సేవ్ వాటర్.. సేవ్ లైఫ్' మైమ్ ప్రదర్శన నీటి సంరక్షణ ప్రాధాన్యతను చాటుతూ అందరినీ



ఆలోచింపజేసింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ క్రాంతికుమార్, ఉయ్యాల లక్ష్మీనర్సు, కట్ట యాదయ్య, గాదె పారిజాత, గాదె శోభారాణి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ధర్మేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్ఫూర్తి.. దాతల ఉదారత!

బోగారంలో అంబరాన్నంటిన 80వ స్వాతంత్ర్య వేడుకలు

పాఠశాలకు నూతన వేదికను కానుకగా అందించిన సర్పంచ్ దంపతులు

కన్నులపండువగా జాతీయ జెండా పండుగ

**తొలివెలుగు, రామన్నపేట:** బోగారం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం జాతీయ స్ఫూర్తితో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన దాతలు కూనూరు మాధవి–సాయికుమార్ గౌడ్ దంపతులు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన నూతన వేదికను (స్టేజీ) ప్రారంభించి పాఠశాలకు అప్పగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ పర్వదిన వేడుకలు, ఇతర విద్యా కార్యక్రమాల నిర్వహణకు ఈ వేదిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సొంత నిధులతో వేదికను నిర్మించి అందించిన సర్పంచ్ దంపతులను గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని



విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, సంఘబంధం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, స్థానిక నాయకులు బద్దుల ఉమ, జిల్లా మార్కండేయ, మేడి రామలింగం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సామాజిక సేవ అభినందనీయం

రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

పరామర్శించిన సీఐ మొలుగూరి రవి

జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**తొలివెలుగు, రామన్నపేట :** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ జర్నలిస్టులు భాగస్వామ్యం కావడం అభినందనీయమని రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మొలుగూరి రవి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. యూనియన్ అధ్యక్షుడు శ్యామల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై రోగులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, భోజన వసతి వివరాలపై వైద్య సిబ్బందిని విచారించారు. రోగులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాన్ని చేపట్టిన జర్నలిస్టులను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు కర్నె వినయ్, ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్, సభ్యులు మహ్మద్ రిజ్వాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్



వెంకటేశ్వర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటరితనం తాళలేక.. వ్యక్తి ఆత్మహత్య

కేసు నమోదు చేసిన రాజపేట పోలీసులు

**తొలివెలుగు, రాజపేట:** తీవ్ర మానసిక వేదనతో ఒంటరితనం భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజపేట మండలం చల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఎండీ తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం... చల్లూరు గ్రామానికి చెందిన బడే నాగరాజుకు ఐదేళ్ల క్రితం భార్యతో విడాకులయ్యాయి. అప్పటినుంచి నాగరాజు మద్యానికి బానిసై తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఒంటరితనం భరించలేక ఈ నెల 14న రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం మృతుడి సోదరుడు పరశురాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# అంబరాన్నంటిన పాండురంగని కల్యాణ శోభ

**భక్తిపారవశ్యంలో తేలియాడిన భూదాన్ పోచంపల్లి**

**ఘనంగా భజన మండలి 53వ వార్షికోత్సవం**

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** పురపాలక కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో పాండురంగ స్వామి భజన మండలి 53వ వార్షికోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలి అధ్యక్షుడు ఎలగందుల సదానందం ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారి మేలుకొలుపు, ధ్వజ ప్రతిష్ఠాపన, పాండురంగ యజ్ఞం తదితర క్రతువులను నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులచే భ్రమరాంబికా దేవి కుంకుమార్చన, మార్కండేయ స్వామి సహస్రార్చన, సీతారామస్వామి పూజలు జరిపించారు. మధ్యాహ్నం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ముత్యాల పందిరిలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ రుక్మిణీ సహిత పాండురంగ స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళ పుష్పాలంకృత పల్లకిపై స్వామివారిని వేంచేపు చేసి మేళతాళాలు, మృదంగ వాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాల ఊరేగింపు నడుమ పల్లకీ సేవ నేత్రపర్వంగా సాగింది. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు చక్రాల నరసింహ, ఉపాధ్యక్షుడు సీత పాండు, ప్రధాన కార్యదర్శి నోముల అశోక్, కోశాధికారి దోర్నాల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడిగా వెంకటేష్

- **నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**
- **గౌరవ అధ్యక్షుడిగా గునిగంటి రమేష్ గౌడ్**



**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ యువజన సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. సంఘం నూతన అధ్యక్షుడిగా మక్తాల వెంకటేష్, గౌరవ అధ్యక్షుడిగా గునిగంటి రమేష్ గౌడ్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా వంగూరి రాజు, కుడికాల రామ్ నరసింహ, గునిగంటి సుభాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారిగా వంగూరి పాండులను ఎన్నుకున్నారు. అలాగే క్రీడల కార్యదర్శులుగా గునిగంటి వెంకటేష్ గౌడ్, ముప్పిడి శీను, కొయ్యడ శీను, సాంస్కృతిక కార్యదర్శులుగా కీర్తి సంజీవ, తన్నీరు ధీరజ్, సహాయ కార్యదర్శిగా చెక్క సాయి ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాఖ్య ప్రతినిధులు తెలిపారు.

# మద్యం 'ముక్తి' దిశగా గోస్కొండ

**గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం**

**స్వాతంత్ర్య దినోత్సవాన గ్రామస్థుల శపథం**

**బెల్టు షాపుల నిర్వహణపై పూర్తి నిషేధం**



**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** మండలంలోని గోస్కొండ గ్రామం సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా చారిత్రాత్మక అడుగు వేసింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు గ్రామ పాలకవర్గం, ప్రజలు ఏకగ్రీవంగా ప్రకటించారు. శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్థులంతా కలిసి సంపూర్ణ మద్యపాన నిషేధానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలోని యువత, నిరుపేద కూలీలు మద్యానికి బానిసలై ఆరోగ్యంతో పాటు కష్టార్జితాన్ని పాడుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులతో చర్చించి గ్రామంలో ఎలాంటి బెల్టు షాపులు నిర్వహించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకిట బాల్రెడ్డి, వార్డు సభ్యులు దుబ్బాక శ్రీకాంత్, లింగాల కళ్యాణి శంకర్, నాంపల్లి కృష్ణారెడ్డి, మునుకుంట్ల మల్లేష్ గౌడ్, గోపగోని నవనీత దేవానంద్, వంగూరి స్వామి, వంగూరి విజయ పరమేష్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, లింగాల నరసింహ, మధు, మర్రి మధు రెడ్డి, దశరథ, కాసుల గోవర్ధన్, అంజయ్య, వంగూరి రవి, కొయ్యడ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల చదువుకు కెనరా బ్యాంక్ 'చేయూత'

**- రాజాపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపకార వేతనాల పంపిణీ**

**- ఎస్సీ విద్యార్థినులకు రూ.5,000 చొప్పున చెక్కుల అందజేత**



**తొలివెలుగు, రాజాపేట :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో భాగంగా కెనరా బ్యాంక్ యాదాద్రి గుట్ట శాఖ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. రాజాపేట మండల కేంద్రంలోని సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్ రావు పాల్గొని, 10వ తరగతి వరకు ప్రతి తరగతి నుంచి విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఒక్కో ఎస్సీ బాలికను ఎంపిక చేసి రూ.5,000 చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనందించేందుకు కెనరా బ్యాంక్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# 'గ్రీన్ గ్రోవ్'లో మిన్నంటిన మువ్వెన్నెల సంబరాలు



**క్రమశిక్షణతో చదివి లక్ష్యాలను సాధించాలి**


**వేడుకల్లో సందడి చేసిన సినీ నటుడు ఆర్‌జే వేణు శ్రావణ్**

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**తొలివెలుగు, చౌటుప్పల్:** చౌటుప్పల్‌లోని గ్రీన్ గ్రోవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా భాగస్వాములు కావాలని వక్తలు సూచించారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**లక్ష్య సాధనకు కృషి చేయాలి: వేణు శ్రావణ్**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు



ఆర్‌జే వేణు శ్రావణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, తమకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించడం ద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

**దేశసేవా భావంతో ముందుకు సాగాలి:**

ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ వీణ అనిల్‌రెడ్డి, డైరెక్టర్ లక్ష్మి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి





**జన్నారంలో 'గీతన్నల చైతన్య యాత్ర'**

**కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ డిమాండ్**

**తొలివెలుగు, జన్నారం:** కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు. 'గీతన్నల చైతన్య యాత్ర'లో భాగంగా శనివారం జన్నారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 ఏళ్లు పైబడిన గీతా కార్మికులందరికీ రూ.4,000 పింఛను ఇవ్వాలని, ప్రమాదానికి గురైన కార్మికులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా నిధులను బాధితులకు తక్షణమే విడుదల చేయాలన్నారు. బడ్జెట్‌లో నీరా రంగానికి కేటాయించిన రూ.25 కోట్లు, గీతా కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ.67 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, సర్వాయిపేట, తాటికొండ, ఖిలాషాపురం కోటలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ముందుగా కవ్వాల గ్రామంలో పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించి, జన్నారంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాములు, జిల్లా అధ్యక్షుడు కాసారపు లచ్చా గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలస్వామి శ్రీనివాస్ గౌడ్, జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోడేటి రవి గౌడ్, సీపీఎం మండల కార్యదర్శి కొండగోర్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వాడవాడలా మువ్వెన్నెల పతాకావిష్కరణలు**

**హమాలీ కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ**

**తొలివెలుగు, నిడమనూరు :** నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ప్రజలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. నిడమనూరు మండలంలో ఉదయం నుంచే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పతాకావిష్కరణలు జరిగాయి. మున్సిపల్ కోర్టు ఆవరణలో జడ్జి, తహశీల్దార్ కార్యాలయం వద్ద జంగాల కృష్ణయ్య, మార్కెట్ వద్ద కమిటీ చైర్మన్ అంకతి సత్యం, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపీడీఓ ఇమామ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విజయ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ విరిగినేని అంజయ్య, వెనిగండ్ల పీఏసీఎస్ వద్ద కొప్పోలు వెంకటరామారావు, ప్రభుత్వ వైద్యారోగ్య కేంద్రంలో డాక్టర్ అరవింద్, విద్యుత్ ఆఫీసు వద్ద ఇన్‌ఛార్జి ఏఈ, కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ గౌడ్ పతాకాలను ఎగురవేశారు. గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, బడుల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీల్లో టీచర్లు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ప్రభాతభేరి నిర్వహించి దేశభక్తి నినాదాలు చేశారు. బడుల్లో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా హమాలీ కార్మికులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పరుశురాములు, మన్నెం శంకర్, బెలిదె అశోక్, మెడె వెంకటేశ్వర్లు, డాక్టర్ రమ్య, సూపర్ వైజర్ స్టేలా, ఫార్మాస్యూటికల్ సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ సోమయ్య, వెంకటరమణ, ఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.






# పేదలకు స్మార్ట్ రేషన్ భరోసా

**కలెక్టరేట్‌లో కార్డులు పంపిణీ చేసిన మంత్రి కోమటిరెడ్డి, ఎంపీ రఘువీర్**

**తొలి కార్డు అందుకున్న నిడమనూరు వాసి బసవమ్మ**

**ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లకు స్మార్ట్‌కార్డుల లింక్**

**తొలివెలుగు, నిడమనూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిడమనూరు మండలానికి చెందిన లబ్ధిదారులకు శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో కార్డులను అందజేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందురు రఘువీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు వీటిని అందజేశారు. మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన తోట బసవమ్మ మంత్రి చేతుల మీదుగా మొదటి స్మార్ట్ రేషన్ కార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డిజిటల్ విధానం, బయోమెట్రిక్ ధ్రువీకరణతో రేషన్ పంపిణీలో పూర్తి పారదర్శకత వస్తుందన్నారు. ఈ స్మార్ట్ కార్డులు ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి ఇతర సంక్షేమ పథకాలకు కూడా అనుసంధానమవుతాయని తెలిపారు. నల్గొండ జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, నిడమనూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తోట నాగేశ్వరరావు, డీలర్లు సైదాచారి, శ్రీకాంత్, యాదయ్య, పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## తీరనున్న నిడమానూరు 'తాగునీటి' తిప్పలు

**రాంకీ ఫౌండేషన్ నిధులతో ఆర్వో ప్లాంట్ నిర్మాణం**


**శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేసిన కంపెనీ ప్రతినిధి శ్రీరాంబాబు**

**తొలివెలుగు, నిడమానూరు:** గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో నిడమానూరు గ్రామంలో రక్షిత మంచినీటి (వాటర్) ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శనివారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో రాంకీ కంపెనీ ప్రతినిధి మేరెడ్డి శ్రీరాంబాబు పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి రక్షిత మంచి నీటి ప్లాంట్ మంజూరు కావడం పట్ల గ్రామస్తులు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తూ రాంకీ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, వార్డు సభ్యులు బత్తులకోటి ప్రసాద్, గోగుల శంకర్, అనిత శీను, కమ్మల గిరి, మాజీ ఉప సర్పంచ్ శేషరాజు లక్ష్మీ నరేష్, గ్రామ నాయకులు కళ్ళు పురుషోత్తం రెడ్డి, చిలుముల శీను, సుంకరబోయిన కరుణాకర్, బొజ్జ పుల్లయ్య, ఐతరాజు వెంకటేశ్వర్లు, జక్కుల శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం

**దూది వెంకటాపురం పాఠశాలలో విద్యార్థులకు కిట్ల అందజేత**

**వ్యాపారవేత్త పరుష గణేష్ ఉదారత**



**తొలివెలుగు, రాజపేట:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచి, వారిని ప్రోత్సహించడంలో భాగంగా రాజపేట మండలం దూది వెంకటాపురం పాఠశాలలో శనివారం బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు ప్రముఖ వ్యాపారవేత్త పరుష గణేష్ స్టేషనరీ కిట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువులో మరింత రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. అనంతరం ఉదారత చాటుకున్న దాత పరుష గణేష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడిమింటి నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. విజయలక్ష్మి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి పంచాయతీకి జిల్లా స్థాయి పురస్కారం

**ఉత్తమ కార్యదర్శిగా భానుకు అవార్డు ప్రదానం**

**అందజేసిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి**

**తొలివెలుగు, రాజపేట:** రాజపేట మండలం కాల్వపల్లి గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ విధులను పారదర్శకంగా నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి వాకిటి భాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'బెస్ట్ పంచాయతీ సెక్రటరీ' అవార్డును అందుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని భాను స్వీకరించారు. కాల్వపల్లి గ్రామ పంచాయతీకి మొదటిసారిగా జిల్లా స్థాయి అవార్డు లభించడం పట్ల సర్పంచ్ ఇంజ లక్ష్మి, బీసీసీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్, ఉప సర్పంచ్ కళ్లెం పాండు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు.



# రాజాపేట మండలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పతాకావిష్కరణలు**

**పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ**



**తొలివెలుగు, రాజాపేట :** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం రాజాపేట మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే అన్ని గ్రామాల్లో జాతీయ భావన ఉప్పొంగింది. గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంస్థలు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతీయతను చాటుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి దేవ్ సింగ్, తహసిల్దార్ కార్యాలయంలో గోలి రవికుమార్, విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద చంద్రశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యాధికారి మోసెస్ రాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు తడ్కరాజు, మసీదు వద్ద తయ్యాబలి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం అధ్యక్షుడు నంగునూరి రాజు పతాకావిష్కరణ చేశారు. గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ కోయ మధు, పిఏసిఎస్ కార్యాలయం, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నమిల మహేందర్ గౌడ్, పాలకేంద్రం వద్ద మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌సి) వద్ద ఎంఈఓ చందా రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో నాగవేణి, సూపరింటెండెంట్ అల్లం ఇన్నారెడ్డి, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, గౌటే లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ?? పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## రాజాపేట ఎస్ఐ తక్కుద్దీన్‌కు 'సేవా పథకం'

**ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా పురస్కారం**

**తుర్కపల్లి మండలంలో విశిష్ట సేవలకు గుర్తింపు**



**తొలివెలుగు, రాజాపేట:** రాజాపేట మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం.డి. తక్కుద్దీన్‌కు 'సేవా పథకం' అవార్డు లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా తక్కుద్దీన్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో తుర్కపల్లి మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ 'సేవా పథకం' అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి పురస్కారం అందజేయడంపై ఎస్ఐ తక్కుద్దీన్ సంతోషం వ్యక్తం చేశారు. పోలీసు విధుల్లో మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

## కట్టిపడేసిన 'పిరమిడ్' విన్యాసాలు

**మంత్రముగ్ధులను చేసిన జెడ్పీహెచ్ఎస్ బాలికలు**

**సాధనకు నిదర్శనం.. పీడీ సంపత్‌కు ప్రశంసలు**



**తొలివెలుగు, రాజపేట:** రాజపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం కన్నులపండువగా సాగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన 'ట్రెడిషనల్ రిథమిక్ విన్యాసాలు', 'పిరమిడ్ షో' ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థినుల కసరత్తులు, విన్యాసాలు గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. విద్యార్థులకు సరైన శిక్షణనిచ్చి, ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) సంపత్‌ను పలువురు ప్రశంసించారు. అనంతరం ఆయనను గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, గ్రామ సర్పంచ్ ఇండ్ల అనుష సుమన్, గ్రామ పెద్ద భోగ హరినాథ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది నవీన్, ప్రదీప్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాల బహూకరణ

**11వ వార్డు సభ్యుడు మల్యాల భరత్ ఉదారత**

**సర్పంచ్, దాతకు బడి ఉపాధ్యాయుల సన్మానం**

**తొలివెలుగు, రాజాపేట:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజాపేట 11వ వార్డు సభ్యుడు మల్యాల భరత్ స్థానిక హరిజనవాడలోని పాఠశాలకు జాతీయ ఉద్యమ నాయకులు, తెలంగాణ సిద్ధాంతకర్తల చిత్రపటాల (ఫోటో ఫ్రేములు)ను శనివారం బహూకరించారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ నాయకుల పట్ల గౌరవం, తెలంగాణ చరిత్రపై అవగాహన పెంపొందించేందుకు ఈ చిత్రపటాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దాత మల్యాల భరత్‌తో పాటు సర్పంచ్ కోయ మధును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నమిలే కేదారి, కాంప్లెక్స్ హెచ్ఎం తడ్క రాజు, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం కిరణ్మయి, పాఠశాల హెచ్ఎం భాస్కర్, ఉపాధ్యాయులు శ్రీమతి, రామలింగాచారి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# బడి పిల్లలకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**బసంతాపురంలో వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం**

**రైతుల ఇబ్బందులు తీర్చిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్**

**తొలివెలుగు, రాజాపేట:** మండల పరిధిలోని బసంతాపురం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణతో పాటు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడి పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లను బహుమతులుగా అందజేశారు.

**రైతుల ఇబ్బందులు తొలిగాయి:** గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్ సమస్య వల్ల వ్యవసాయ మోటర్లు నడవక ఎదుర్కొంటున్న ఇబ్బందులను రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్.. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారు. గ్రామంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో సాగునీటి ఇబ్బందులు తొలిగాయని తెలిపారు. ఇందుకుగాను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు సర్పంచ్‌కు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎలక్ట్రిక్ 2వీలర్స్ స్పీడ్

అమ్మకాలుఏ 13.5 లక్షలు
టాప్ ర్యాంక్‌లో టీవీఎస్
బజాజ్ ఆటో, ఏథర్ సైతం




ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహన(ఈవీ) అమ్మకాలు గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కసారిగా స్పీడందుకున్నాయి. ఇందుకు ద్విచక్ర వాహన దిగ్గజాలకుతోడు ఏథర్ ఎనర్జీ తదితర కంపెనీలు ఈవీ 2వీలర్స్ ఉత్పత్తిలోకి ప్రవేశించడం దోహదపడుతోంది. వెరసి రెండు రోజులు తక్కువగా 2025--26లో ద్విచక్ర ఈవీ అమ్మకాలు 17 శాతంపైగా జంప్ చేశాయి. 13.5 లక్షల యూనిట్లను అధిగమించాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు కొద్ది రోజులుగా డిమాండ్ పెరుగుతోంది. ఇందుకు దేశీ ద్విచక్ర వాహన రంగ దిగ్గజాలు బజాజ్ ఆటో, టీవీఎస్, హీరో మోటోలకు తోడు ఏథర్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్ తదితర కంపెనీలు జత కలవడం పరిశ్రమకు జోష్ నిస్తున్నట్లు ఆటో రంగ నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న డిమాండుకుతోడు పోటీ తీవ్రత నేపథ్యంలో 2వీలర్ కంపెనీలు సైతం మరిన్ని సౌకర్యాలు, సాంకేతికతలతో విభిన్న మోడళ్లను ప్రవేశపెట్టడం ద్వారా వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. వెరసి గతేడాది (2025 ఏప్రిల్ 1--2026 మార్చి 29) ద్విచక్ర ఈవీ కంపెనీలు ఉమ్మడిగా 13.5 లక్షల యూనిట్లను విక్రయించాయి. ఇది అంతక్రితం ఏడాది (2024--25)తో పోలిస్తే 17.3% వృద్ధికాగా.. 15 లక్షల యూనిట్ల విక్రయ మైలురాయిని అందుకునే వీలున్నట్లు ఆటో రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. గతేడాది 11 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి.

**రేసుకు సై..**

ద్విచక్ర ఈవీలలో టీవీఎస్ మోటార్ 3.3 లక్షల వాహన అమ్మకాలతో టాప్ చెయిర్‌ను అందుకుంది. తద్వారా 3 లక్షల వాహన అమ్మకాలను అధిగమించిన రెండో దిగ్గజంగా నిల్చింది. ఇప్పటికే ఈ రికార్డును సాధించిన ఓలా ఎలక్ట్రిక్ రేసులో వెనుకబడటం గమనార్హం!

స్కూటర్ల నుంచి మోటార్ సైకిళ్ల దిగ్గజంగా ఆవిర్భవించిన బజాజ్ ఆటో.. 'చేతక్' బ్రాండుతో ఈవీ ద్విచక్ర వాహనాలను విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. తద్వారా రేసులో ముందుకొస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ రిటైల్‌గా 2.76 లక్షల వాహనాలను విక్రయించి రెండో ర్యాంకును అందుకుంది. ఇక పూర్తి ఈవీ కంపెనీ ఏథర్ ఎనర్జీ సైతం పటిష్ట మోడళ్లతో పోటీ పడుతోంది. ఐక్యూబ్ మోడల్ ద్వారా ఎలక్ట్రిక్ 2వీలర్ అమ్మకాలలో టాప్‌లో నిలిచిన టీవీఎస్ మోటార్ వార్షికంగా 39 శాతం పురోగతిని సాధించింది. తద్వారా 3 లక్షల వాహన విక్రయాల మార్క్‌ను అందుకుంది. ఇక హీరో మోటో.. 'విడా' బ్రాండ్ అమ్మకాలు ఏకంగా 184 శాతం జంప్‌చేశాయి. రిట్జా బ్రాండ్‌తో ఏథర్ ఎనర్జీ సైతం 75 శాతం వృద్ధిని అందుకుంది. మొత్తం ఈవీ 2వీలర్ అమ్మకాలలో ఐక్యూబ్, చేతక్, రిట్జా ఉమ్మడిగా దాదాపు 70 శాతం వాటా ఆక్రమిస్తున్నాయి. వీటితో హీరో మోటోను సైతం కలుపుకుంటే వినియోగదారులు పంపిణీ, సరఫరా నెట్‌వర్క్, సర?వసింగ్ సౌకర్యాలు, బ్రాండ్ తదితరాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ప్రధాన కంపెనీలతో పోటీ, ఇతర సవాళ్ల కారణంగా మరోపక్క వోలా ఎలక్ట్రిక్ విక్రయాలు 53 శాతం పడిపోయాయి. గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ(యాంపియర్), హోండా, రివర్ మొబిలిటీ, బిగౌస్ తదితర కంపెనీలు సైతం అమ్మకాలు వేగంగా పెంచుకుంటుండటం గమనార్హం. కాగా.. రేటింగ్స్ దిగ్గజం క్రిసిల్ అంచనాల ప్రకారం ఈవీ 2వీలర్ అమ్మకాల పరిమాణం కొత్త ఏడాది(2026--27)లోనూ 20 శాతంపైగా పుంజుకోనుంది. మొత్తం అమ్మకాలు 18 లక్షల యూనిట్లకు చేరుకునే అవకాశంఉంది.



## కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక: తొలి ఆరు నెలల్లో..

కేంద్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల కాలానికి (2026--27 ఏప్రిల్-సెప్టెంబర్) రూ.8 లక్షల కోట్ల రుణాలను మార్కెట్ నుంచి సమీకరించే ప్రణాళికతో ఉంది. ఆదాయం లోటును పూడ్చుకునేందుకు డేటెడ్ సెక్యూరిటీల జారీ ద్వారా ఈ మేరకు నిధులను సమకూర్చుకోనుంది. 2026--27 ఆర్థిక సంవత్సరంలో రూ.17.20 లక్షల కోట్లను మార్కెట్ నుంచి నిధుల రూపంలో సమకూర్చుకోవాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం బడ్జెట్‌లో పేర్కొంది. బడ్జెట్ సమర్పణ అనంతరం, ప్రభుత్వ సెక్యూరిటీల (జీసెక్) మార్పిడి ప్రక్రియలు నిర్వహించడంతో స్థూల మార్కెట్ రుణాలు రూ. 16.09 లక్షల కోట్లకు తగ్గాయని తెలిపింది. "రూ.16.09 లక్షల కోట్లకు గాను రూ.8.20 లక్షల కోట్లను (మొత్తం లక్ష్యంలో 51%) మొదటి ఆరు నెలల్లో డేటెడ్ సెక్యూరిటీల ద్వారా సమీకరించనున్నాం.ఇందులో రూ.15,000 కోట్లు సావరీన్ గ్రీన్ బాండ్ల జారీ కూడా ఉంటుంది. 2026--27లో వాస్తవ ద్రవ్యలోటు రూ.16.9 లక్షల కోట్లుగా ఉంటుంది. ఈ లోటును భర్తీ చేసుకునేందుకు డేటెడ్ సెక్యూరిటీల జారీ ద్వారా మార్కెట్ నుంచి నికర రుణ సమీకరణ రూ.11.7 లక్షల కోట్లుగా ఉంటుంది. మిగిలిన మొత్తం చిన్న మొత్తాల పొదుపు నిధులు, ఇతర వనరుల రూపంలో సమకూర్చుకోనున్నాం" అని ఆర్థిక శాఖ తెలిపింది.

## ఇక మేడిన్ ఇండియా సీసీ కెమెరాలదే రాజ్యం!



న్యూఢిల్లీ: దిగుమతి చేసుకున్న, సర్టిఫై చేయని యూనిట్లపై నిషేధంతో సీసీటీవీ కంపెనీలు ఏప్రిల్ దేశీయంగా తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించాయి. హిక్‌విజన్, టీపీ--లింక్‌లాంటి చైనీస్ సీసీటీవీ కంపెనీలపై దీనితో ప్రభావం పడిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. స్టాండర్డైజేషన్ టెస్టింగ్, క్వాలిటీ సర్టిఫికేషన్ (ఎస్‌టీక్యూసీ) నిబంధనల అమలుతో సర్వైలెన్స్ పరిశ్రమ స్వరూపం మారినట్లు సీపీ ప్లస్ బ్రాండ్ సీసీటీవీలను తయారు చేసే ఆదిత్య ఇన్ఫోటెక్ వెల్లడించింది. ఎస్‌టీక్యూసీ లేని సీసీటీవీ యూనిట్ల విక్రయాన్ని 2025 ఏప్రిల్ 9 నుంచి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ నిషేధించింది. అయితే అప్పటికే దిగుమతి చేసుకున్న ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఈ ఏడాది మార్చి 31 వరకు వీలు కల్పించింది. దీనితో పలు సంస్థలు దేశీయంగా ఉత్పత్తిపై మరింత దృష్టి సారించాయి.

## టఫే ట్రాక్టర్లకు డిమాండ్




న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : ట్రాక్టర్లు, వ్యవసాయ ఉత్పత్తుల తయారీ సంస్థ టఫే ట్రాక్టర్లకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 2,14,961 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. కిందటేడాది 1,74,785 యూనిట్ల వాహనాలను విక్రయించింది. కంపెనీ చరిత్రలో ఒక నెలలో ఇంతటి స్థాయిలో పుంజుకోవడం విశేషమని కంపెనీ వైస్ చైర్మన్ లక్ష్మి వేణు తెలిపారు. జీఎస్టీని తగ్గించడంతో వ్యవసాయ రంగం రాణించడం కలిసొచ్చింది.

## బీఎఫ్ఎస్ఐలో నకిలీల బాగోతం




న్యూఢిల్లీ: బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఉద్యోగార్థులు దాఖలు చేసే ప్రతి 10 దరఖాస్తుల్లో ఒకటికిపైగా తప్పుడు సమాచారంతోనే ఉంటున్నాయని ఓ తాజా నివేదికలో తేలింది. వేతనం, అనుభవం, గత సంస్థల నుంచి ఎందుకు బయటకు వచ్చారు? వంటి వివరాల్లో దరఖాస్తుదారులు అసలు నిజం చెప్పట్లేదని బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆథ్‌బ్రిడ్జ్ తమ రిపోర్టులో పేర్కొన్నది.గత ఆర్థిక సంవత్సరం (2025-26) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో నకిలీ సర్టిఫికెట్లు, డిగ్రీలతోపాటు యూజీసీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన ఇన్‌స్టిట్యూషన్లను పేర్కొనడం సర్వసాధారణంగా కనిపించిందంటూ 'వర్క్‌ఫోర్స్ ఫ్రాడ్ ఫైల్స్' పేరిట రూపొందించిన ఈ నివేదిక స్పష్టం చేసింది. కాగా, ఇన్-హౌస్ వెరిఫికేషన్ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించి గత ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య లక్షలాది వైట్ కాలర్, గిగ్ వర్కర్స్ డాటాను పరిశీలించామని ఆథ్‌బ్రిడ్జ్ వ్యవస్థాపక సీఈవో అజయ్ ట్రెహాన్ ఈ సందర్భంగా వెల్లడించారు



## పెరిగిన మహీంద్రా కార్ల ధరలు

దేశీయ వాహన తయారీ దిగ్గజం.. మహీంద్రా అండ్ మహీంద్రా ఎస్‌యూవీ, కమర్షియల్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ధరలు ఏప్రిల్ 6 నుంచి అమల్లోకి రానున్నట్లు సంస్థ వెల్లడించింది. ధరలు గరిష్టంగా 2.5 శాతం వరకు పెరగనుండగా, అన్ని వాహనాలపై సగటున 1.6 శాతం పెరుగుదల ఉంటుంది. పెరుగుతున్న ముడిసరుకుల ఖర్చులు, మొత్తం వ్యయాల మొదలైన కారణాల వల్లనే ధరల పెంపు జరిగిందని కార్ల తయారీ సంస్థ పేర్కొంది. దీంతో శఖఎ 3ఎక్స్ఓ ఈవీ, ఎక్స్ఈవీ 9ఎస్, బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎలక్ట్రిక్ కార్ల ధరలు పెరగనున్నాయి. కొత్త ధరలో త్వరలోనే వెల్లడవుతాయి. థార్, స్కార్పియో ఎన్, ఎక్స్‌యూవీ 7ఎక్స్ఓ వంటి జనాదరణ పొందిన మోడళ్ల ధరలు 2.5% వరకు పెరగనున్నాయి. మహీంద్రా శఖఎ7శూ ధరల సవరణ మొదటి 40,000 బుకింగ్‌ల డెలివరీ తర్వాత జరుగుతుంది. ధరల పెరుగుదల జరిగినప్పటికీ.. కారు ఫీచర్లు లేదా మెకానికల్ స్పెసిఫికేషన్లలో ఎలాంటి మార్పులు ఉండవు.

## మారిన గ్రాట్యుటీ రూల్స్




న్యూఢిల్లీ: గ్రాట్యుటీ అర్హతలో కొత్త కార్మిక చట్టాలతో కీలక మార్పులే చోటుచేసుకున్నాయి. కేవలం ఏడాదిపాటు సర్వీస్ కొనసాగితే ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులే. మునుపు ఇది కనీసం ఐదేండ్లుగా ఉన్నది. అయితే ఈ నిబంధన ఎప్పట్నుంచి వర్తిస్తుంది? అన్న సందిగ్ధం అంతటా నెలకొన్న నేపథ్యంలో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తమ ఎఫ్ఏక్యూ డాక్యుమెంట్లలో ఒకదానిలో స్పష్టత ఇచ్చింది. గత ఏడాది నవంబర్ 21 నుంచి కొత్త గ్రాట్యుటీ రూల్స్ అమల్లోకి వస్తాయన్నది.దీంతో 2025 నవంబర్ 21న, ఆ తర్వాత కంపెనీల్లో చేరిన వర్కర్లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అలాగే ప్రో రాటా ప్రాతిపదికన ఫిక్స్‌డ్-టర్మ్ ఎంప్లాయీస్, కాంట్రాక్ట్ వర్కర్లే అర్హులు. ఏడాది, రెండేండ్లకుగాను రాతపూర్వక ఒప్పందంపై ఉద్యోగంలో చేరేవారే ఫిక్స్‌డ్-టర్మ్ ఉద్యోగులు. కాగా, శాశ్వత లేదా రెగ్యులర్ ఉద్యోగులకు ఎప్పట్లాగే ఐదేండ్లపాటు ఒకే సంస్థలో పనిచేస్తేనే ఆ కంపెనీ నుంచి గ్రాట్యుటీ ప్రయోజనం పొందడానికి వీలుంటుంది.

## పెట్రోలే కాదు.. తాగే నీటిపైనా యుద్ధం ఎఫెక్ట్!




రష్యా-ఉక్రెయిన్ తర్వాత ఇప్పుడు ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కేవలం ఇంధన ధరలనే కాదు, సామాన్యుడు తాగే నీటిని కూడా ఖరీదైనవిగా మారుస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి గుండా రవాణాకు అంతరాయం కలగడంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 119 డాలర్లకు చేరడం భారత్‌లో బాటిల్ వాటర్ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమైంది.

**ప్యాకేజింగ్ భారం**

నీటి ధర పెరగడానికి కారణం నీరు కాదు, ఆ నీటిని నింపే ప్లాస్టిక్ బాటిల్. ప్లాస్టిక్ తయారీకి వాడే ్రాజు (పాలిథిలిన్ టెరెఫ్తాలేట్) రెసిన్ గుళికలు ముడి చమురు నుండి తయారవుతాయి. చమురు ధరలు పెరగడంతో, ఈ ముడిపదార్థాల ధరలు గత పక్షం రోజుల్లోనే భారీగా పెరిగాయి. మార్కెట్ లీడర్ బిస్లేరి ఇప్పటికే వాటర్ బాటిళ్ల ధరలను 11 శాతం పెంచింది. 12 లీటర్ బాటిళ్ల బాక్స్ ధర ఏకంగా రూ. 24 పెరిగింది. ప్యాకేజింగ్ ఖర్చులు 70 శాతం పెరగడంతో లీటర్ బాటిల్ ధర రూ. 20కి చేరుకుందని బిస్లేరి సీఈఓ ఏంజెలో జార్జ్ తెలిపారు. ్రాజు ప్రిఫార్మ్ ధర కిలోకు రూ. 115 నుండి రూ. 180కి పెరగడమే కాకుండా, సరఫరాలో తీవ్ర కొరత ఏర్పడిందని మహారాష్ట్ర బాటిల్డ్ వాటర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది.

**పరిశ్రమలపై 'చైన్ రియాక్షన్'**

కెమ్కో ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ వైభవ్ సరోగి అభిప్రాయం ప్రకారం, ఈ ప్యాకేజింగ్ సెగ కేవలం తాగునీటికే పరిమితం కాదు. ్రాజు ప్యాకేజింగ్‌ను ఎక్కువగా ఉపయోగించే సాఫ్ట్ డ్రింక్స్, ఫుడ్ డెలివరీ, ఫార్మాస్యూటికల్స్, కాస్మెటిక్స్ రంగాలు కూడా ప్రభావితం కానున్నాయి.

**సామాన్యుడిపై నీటి భారం**

భారతదేశంలో స్వచ్ఛమైన నీటి లభ్యత ఇప్పటికే సవాలుగా మారింది. దేశంలో దాదాపు 70 శాతం భూగర్భ జలాలు కలుషితమయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణాల్లో 15 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 6 శాతం గృహాలు తమ ప్రాథమిక దాహం తీర్చుకోవడానికి బాటిల్ వాటర్ పైనే ఆధారపడుతున్నాయి.

**కర్మాగారాల మూసివేత**

పెరిగిన ఖర్చులను భరించలేక మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో దాదాపు 20 శాతం తయారీ ప్లాంట్లు తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేశాయి. యుద్ధం ఇలాగే కొనసాగితే, రానున్న రోజుల్లో బాటిల్ వాటర్ ధరలు మరింత భారమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# తమిళంలో బంపరాఫర్

'కాంతార-2' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపును దక్కించుకుంది కన్నడ భామ రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ సొగసరి భారీ ఆఫర్లతో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో ఎన్టీఆర్ 'డ్రాగన్', కన్నడంలో యశ్ 'టాక్సిక్'లో కథానాయికగా నటిస్తున్న ఆమె తాజాగా తమిళంలో అగ్ర హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ధనుష్ తన 57వ చిత్రాన్ని తమిళరస పద్యముత్తు దర్శకత్వంలో చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్‌ను ఖరారు చేశారు. తమిళంలో ఏస్, మదరాసి చిత్రాలు ఆమెను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో కోలీవుడ్‌లో మంచి బ్రేక్‌నిచ్చే సినిమా కోసం ఎదురుచూస్తున్నదీ భామ. తాజా ఆఫర్‌తో తమిళంలో రుక్మిణి కెరీర్ మలుపు తిరగడం ఖాయమంటున్నారు.



# టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

## నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

# వారణాసి కోసం దేవర సెట్స్ ?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.






# నేను ఒంటరివాడిని కాను: సల్మాన్ ఖాన్

"కోట్లాది మంది అభిమానులు, స్నేహితులు, ఇంత పెద్ద కుటుంబం నాకు ఉన్నప్పుడు నేనెలా ఒంటరివాడిని అవుతాను?" అంటున్నారు సల్మాన్ ఖాన్. ఓ షర్ట్‌లెస్ ఫొటోని ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసి, "ఒంటరిగా ఉండటానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి అలోన్... రెండోది లోన్లీ. అలోన్‌గా ఉండటం మన నిర్ణయం. కానీ, ఎవరూ మనతో ఉండటానికి ఇష్టపడనప్పుడు వచ్చేది లోన్లీనెస్. దీని తర్వాత ఏం చేయాలో మీరే ఆలోచించుకోండి" అంటూ సల్మాన్ ఖాన్ షేర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. 'మీరు (సల్మాన్) ఒంటరిగా ఉన్నానని ఎందుకు బాధపడుతున్నారు?' అంటూ ఆయన ఫ్యాన్స్ ఆందోళనకు గురై పోస్ట్‌లు పెట్టడంపై సల్మాన్ మరోసారి స్పందించారు. "నా వ్యక్తిగత జీవితం గురించి ఆ పోస్ట్ చేయలేదు. అయినా... ఇంత పెద్ద కుటుంబం, కోట్లాది మంది స్నేహితులు, అభిమానులు ఉన్నప్పుడు నేను ఒంటరివాడిని ఎలా అవుతాను.మీరంతా నాతో ఉంటున్నప్పటికీ నేను ఒంటరిగా ఉన్నాననుకుంటే కృతజ్ఞత లేనివాడిని అవుతాను. షూటింగ్స్ నుండి నా కోసం కొంచెం సమయం కేటాయించుకోవాలనిపించింది. అంతే... దాన్ని అందరూ హైలైట్ చేసి హెడ్‌లైన్స్‌గా మార్చేశారు. ఆ వార్తలు చూసి మా అమ్మ నన్ను 'ఏమైంది?' అని కంగారుగా అడుగుతోంది. రిలాక్స్ అవ్వండి ఫ్రెండ్స్... నాకేం కాలేదు" అని సల్మాన్ స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ గ్యారేజీలో ఎన్ని కార్లున్నాయి?



తెలుగు హీరోల్లో జూ.ఎన్టీఆర్ కాస్త స్పెషల్. చిన్నప్పుడే నటుడు అయిపోయాడు. ఓ వయసొచ్చేసరికి సూపర్ హిట్స్ కొట్టి అద్భుతమైన ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నాడు. మధ్యలో ఫ్లాప్స్ పడ్డాయి కానీ మళ్లీ పుంజుకున్నాడు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్‌డమ్ సంపాదించాడు. అలాంటి ఎన్టీఆర్ ఇప్పుడు 44వ వసంతంలోకి అడుగుపెట్టాడు. ఇంతకీ తారక్ ఎంత ఆస్తి సంపాదించాడు? గ్యారేజీలో కార్ల కలెక్షన్స్ ఏంటి? జూ.ఎన్టీఆర్.. సినీ, రాజకీయ నేపథ్యమున్న కుటుంబంలోనే పుట్టాడు. అయితే ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత ఒక్కో మెట్టు ఎదుగుతూ ఈ స్థాయి వరకు వచ్చాడు. అలా ఇప్పటివరకు రూ.500-600 కోట్ల మేర ఆస్తులు సంపాదించినట్లు తెలుస్తోంది. అయితే వీటిలో ప్రాపర్టీస్ రూపంలోనే ఎక్కువగా ఉన్నట్టు టాక్. ప్రస్తుతం ఉంటున్న జూబ్లీహిల్స్‌లోని ఇంటి విలువ రూ.25 కోట్లు ఉంటుందని, అలానే హైదరాబాద్ శివారులోని శంకరపల్లిలో ఆరున్నర ఎకరాల ఫామ్ హౌస్ కూడా ఉందని తెలుస్తోంది.సినిమాలు చేసినప్పటికి కుటుంబానికి కూడా ఎన్టీఆర్ అదే స్థాయిలో సమయం కేటాయిస్తుంటాడు. ఇద్దరు కొడుకులతో కలిసి ఎంజాయ్ చేస్తుంటాడు. ఒక్కో సినిమాకు ప్రస్తుతం రూ.80 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడని టాక్. వీటన్నింటితో పాటు కార్లు, వాచీలంటే కూడా తారక్‌కి పిచ్చి ఇష్టం. తారక్ దగ్గర ప్రస్తుతం అరడజనుకు పైగానే కార్లు ఉన్నాయి! వాటిలో అత్యంత ఖరీదైన పోర్స్ కేమన్ ఎస్ ఒకటి. దీని ఉత్పత్తిని సదరు కంపెనీ ఎప్పుడో ఆపేసింది. చాన్నాళ్ల క్రితమే ఎన్టీఆర్ దీన్ని కొనుగోలు చేశాడు. అప్పట్లో రూ.3 కోట్లు పెట్టి దీన్ని కొన్నాడు. అంటే ఇప్పటి రేటులో డబుల్ ధర ఉండొచ్చు. దీని తర్వాత చూసుకుంటే కొన్నేళ్ల క్రితం రూ.3.5 కోట్లు విలువైన లాంబోర్గిని ఉరుస్ క్యాప్సుల్ గ్రాఫైట్ కారు కొన్నాడు. వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటాడు.ఈ రెండింటితో పాటు రూ.4 కోట్ల విలువ చేసే మెర్సిడెస్ మేబాచ్ ఎస్ క్లాస్, రూ.2.5 కోట్ల విలువైన రేంజ్ రోవర్, రూ.1.70 కోట్ల ఖరీదు చేసే బీఎండబ్ల్యూ 7 సిరీస్, ఫ్యామిలీ అంతా కలిసి తిరిగేందుకు రూ.1.53 కోట్ల విలువైన టయోటా వెల్ ఫైర్ కారు.. ఎన్టీఆర్ గ్యారేజీలో ఉన్నాయి. వీటలో చాలా వాటికి 9999 లేదా 9 సంఖ్య కలిసొచ్చేలా నంబర్ ప్లేట్స్ ఉంటాయి. తాత ఎన్టీఆర్, తండ్రి హరికృష్ణ పాటించిన '9' సెంటిమెంట్‌నే తారక్ ఫాలో అవుతూ వస్తున్నాడు. కార్లే కాదు ఖరీదైన వాచీలు కూడా తారక్ దగ్గరున్నాయి. రూ.7.47 కోట్ల విలువైన రిచర్డ్ మిల్లే చేతి గడియారం, రూ.2.5 కోట్ల విలువైన నటిలస్ వాచీలు తారక్ సొంతం.

Printed, Published And Owned by **YAMJALA PRAVEEN**, Printed at **SRI VENKATESWARA PRINTING SOLUTIONS** 11-1/B/42, BPM Green Lands Colony, Shabari Gardens Back, Parvathapur, Medipally Mandal, Peerzadiguda, GHMC, Medchal Malkajgiri, Telangana - 500098. Published from 4-33, Near Hanuman Temple, Allapur Village, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri, Telangana - 508252. **Editor : YAMJALA PRAVEEN, PRGI No: TGTEL/26/A6221,** Ph. No: 9491134365. Email id: praveenyamjala1@gmail.com, Website: www.tholivelugu.com